తెలుగు గళం

సోమవారం,
ఏప్రిల్ 13 2026



# 2026 ఇంటర్ ఫలితాలలో శాంతినికేతన్ విద్యార్థుల విజయకేతనం"








**సత్తుపల్లి, ఆర్ సి,ఏప్రియల్12(తెలుగుగళం)న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో ఇంటర్ ఫలితాలలో విజయ దుందుభి మోగించిన శాంతినికేతన్ కళాశాల. జూనియర్ ఇంటర్ విభాగంలో 466/470మార్కులతో ఎస్ లోహిత మరియు ఎస్.కె పర్వీన్ దీఖూజ విభాగంలో 437/440 మార్కులతో వి.గగన సహస్ర టౌన్ ఫస్ట్ మరియు స్టేట్ ర్యాంక్ సాధించారు.సీనియర్ ఇంటర్ విభాగంలో వీూజ లో 990/1000 మార్కులతో ఎమ్.ప్లక్షా టౌన్ ఫస్ట్ సాధించడం జరిగింది.అలాగే ఒకేషనల్ విభాగంలో ) ప్రథమ సంవత్సరంలో ఎస్.కె షరీనా 473/500 మరియు సెకండ్ ఇయర్ విభాగంలో ఎన్ ఉమారాణి 959/1000 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం మమంద్రారెడ్డి విద్యార్థులను అభినం దిస్తూ మరింత ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో:కళాశాల కరస్పాండెంట్ దొడ్డా శ్రీని వాస రెడ్డి,మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదు.

**- సిఐటియు**




**ఖమ్మం,ఏప్రియల్12(తెలుగు గళం)న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన కార్మిక వర్గానికి నష్టం చేసే నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దోనోజు లక్ష్మయ్య కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ మహాసభ పెనుగొండ వీరయ్య అధ్యక్షతన ఆదివారం రోజు తల్లంపాడు గ్రామంలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల కోడుల వల్ల దేశాంలో ఉన్న మొత్తం కార్మిక వర్గానికి నష్టం జరుగుతుందని స్వాతంత్ర రాకముందు స్వాతంత్రం వచ్చిన తర్వాత అనేకమంది వీరుల త్యాగ ఫలితంగా ఉద్యమాల ఫలితంగా కార్మిక చట్టాలు అమల్లోకి వచ్చాయని బిజెపి అధికరణకు వచ్చిన తర్వాత అధికారిని అడ్డం పెట్టుకొని ఆదానీలకు అంబానీలకు పెట్టుబడుదారులకు ఊడిగం చేసే ఆర్థిక పాలసీలను తీసుకువచ్చి వారికి లాభాలను తీసుకొచ్చే విధంగా చట్టాలు చేస్తున్నారని అందులో భాగమే కార్మిక చట్టాలు రద్దు వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చారని ఇది దేశ కార్మిక వర్గానికి పెద్ద నష్టమని అన్నారు. ఈ చట్టాలు ఈనెల ఒకటో తారీకు నుండి అమలకు వచ్చిన సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు చీకటి రోజున ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా ఒక్కరోజు సమ్మె నిరసన ర్యాలీలు నిర్వహించారని ఈ సందర్భంగా కోట్ల మంది కార్మికులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు రద్దుచేసి గతంలో ఉన్న 49 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో కార్మిక కోడ్లను అమలు చేయకుండా శాసనసభలో తీర్మానం చేయాలని లేని పక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికారు తప్పదని హెచ్చరించారు. ఈ సభలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి మేడికొండ నాగేశ్వరరావు రూరల్ మండల అధ్యక్ష కార్యదర్శులు పూరెళ్ళి రాములు గూడా రాంబ్రహ్మం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులుగా పెనుగొండ వీరయ్య కార్యదర్శిగా నాగేశ్వరరావు కోశాధికారిగా కరిమికొండ ఎల్లారావు ఉపాధ్యక్షులుగా రమేష్ నాగేశ్వరరావు శ్రీను వెంకటేశ్వర్లు చారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు. మహాసభకు ముందుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిజాంబాద్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి అంగనవాడి ఆశ మధ్యాహ్నం వర్కర్లు ఐకెపి వివో ఏ వర్కర్స్ బీడీ కార్మికులు హమాలీని బిల్డింగ్ వర్కర్స్ గ్రామ సీమలో ఉన్న వ్యవసాయ కార్మికులు పేదల తరపున అనేక ఉద్యమాలు నిర్వహించి పేదలందరకు ఇళ్ల స్థలాలు కావాలని మిలిటెంట్ పోరాట నిర్వహించినటువంటి కార్మిక వర్గ పక్షపాతి నూర్జహాన్ శనివారం రోజు సాయంత్రం నిజాంబాద్ ప్రభుత్వ నిజామాబాద్ హాస్పిటల్లో ఆకస్మికంగా మృతి చెందారు వారికి మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపాన్ని తెలియజేసి వారికి విప్లవ జోహార్లు తెలియజేసింది.

# అన్నపురెడ్డి పల్లి KGBVలో ప్రతిభా వెలుగు -- 2వ సంవత్సరం 100% ఫలితంతో ఘన విజయం

**అన్నపురెడ్డి పల్లి** లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఈ ఏడాది విద్యా ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధతతో అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి.

**1వ సంవత్సరం ఫలితాలు:**

ఈ ఏడాది 1వ సంవత్సరం పరీక్షలకు మొత్తం 42 మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో 35 మంది ఉత్తీర్ణులై 83% ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు.

**2వ సంవత్సరం ఫలితాలు:**

2వ సంవత్సరం పరీక్షలకు హాజరైన 41 మంది విద్యార్థినులు అందరూ ఉత్తీర్ణులై 100% ఫలితాన్ని సాధించడం ప్రత్యేకంగా నిలిచింది. ఇది పాఠశాల చరిత్రలో గర్వకారణంగా నిలిచింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన

**విద్యార్థినులు (1వ ు 2వ సంవత్సరం):**

వి. ఉదయ శ్రీ -- 974/1000
పి. వైష్ణవి -- 945/1000



పి. ఉషా శ్రీ -- 943/1000
టి. సంజన -- 922/1000

1వ సంవత్సరం టాపర్లు:

ఎ. నాగ చైతన్య -- 436/470
ఎం. శ్రీ మహాలక్ష్మి -- 399/470

ఈ విజయాలపై పాఠశాల నిర్వాహకులు ,ఎస్




ఓ శారద ఆనందం వ్యక్తం చేస్తూ, "విద్యార్థినుల పట్టుదల, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి ఈ ఫలితాలను తీసుకువచ్చాయి" అని తెలిపారు, కే జి బి వి .ఎస్ ఓ శారద ప్రత్యేక శ్రద్ధ వల్ల ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయి అని



మండలంలో ఉన్న విద్యా అభిమానులు అన్నారు, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ టెస్కాబ్ చైర్మన్ మారినేని రవీందర్ రావు



**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఏప్రిల్ 12**

వరంగల్ జిల్లా :వర్ధన్నపేట మండలం కేంద్రంలో పలు శుభకార్యములు జరగగా ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నింగ్ రవీందర్రావు పాల్గొన్నారు.మార్త సారంగపాణి గృహప్రవేశ కార్యక్రమం తో పాటు వర్ధన్నపేట ఎం ఎం ఆర్ గార్డెన్ లో రాజారపు ఎల్లయ్య యాదవ్ క్రీ.శే. కొమరమ్మ పుత్రుడు సంతోష్ కుమార్ యాదవ్ రాధిక వివాహానికి అయినవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున గార్డెన్స్ లో మునిగాల రజిత నరసింహస్వామి, పుత్రుడు శ్రీకాంత్ గౌడ్-సింధు, వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు. స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూటు మార్చిన మత్తు ముఠాలు : యాప్‌ల ద్వారా డ్రగ్స్ దందా - సెషన్, సిగ్నల్‌లో నగదు లావాదేవీలు



డ్రగ్స్ స్మగ్లింగ్‌లో ముఠాలు కొత్త కొత్త మార్గాలు ఎంచుకుంటున్నాయి. ఫేస్‌బుక్, వాట్సాప్‌లో లావాదేవీలతో పట్టుబడటంతో రూటుమార్చారు. సిగ్నల్, సెషన్ యాప్‌ల ద్వారా లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అక్కడ జరిగే చీకటి కార్యకలాపాలు గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది.మొబైల్స్ పరిశీలించినపుడు గుట్టురట్టు : గతంలో నైజీరియన్లు, స్థానిక ఏజెంట్లు, డెడ్‌డ్రాప్ పద్ధతిలో సరకు కొనుగోలుదారులకు డ్రగ్స్ అందించేవారు. పోలీసు నిఘా పెరగడంతో ఇప్పుడు యాప్‌లను వేదికగా మలచుకున్నారు. సింథటిక్ డ్రగ్స్, గంజాయిలో 90 శాతం యాప్‌ల్లోనే హైదరాబాద్? నగరానికి చేరుతున్నట్టు గుర్తించారు. ఇతర దేశాల్లోని కొందరు నైజీరియన్లు డ్రగ్స్ స్మగ్లింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లను ఉపయోగిస్తున్నట్టు అంచనాకు వచ్చారు. తాజాగా హైదారాబాద్?లోని బంజారాహిల్స్, మాదాపూర్, కొంపల్లి ప్రాంతాల్లో పట్టుబడిన మత్తుబాబుల మొబైల్స్? పరిశీలించినపుడు లోగుట్టు వెలుగులోకి వచ్చింది.

ఎంత డబ్బులు పెట్టైనా కొనేందుకు సిద్ధం : వారాంతం వచ్చిందంటే చాలు రిసార్ట్స్, పబ్‌లు, ఫామ్‌హౌస్‌లు పార్టీలతో కళకళలాడుతుంటాయి. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు పార్టీలో మునిగి తేలేందుకు సిల్వర్, గోల్డ్, ప్లాటినం పేర్లతో ఆఫర్లు పెట్టి ఒక్కొక్కరి నుంచి రూ.50,000 నుంచి రూ.లక్షన్నర వరకు వసూలు చేస్తున్నారు. అక్కడ మరింత కిక్ కావాలంటే డ్రగ్స్ రుచి చూపుతున్నారు. ఇప్పటికే మత్తుకు బానిసలు అయిన వారు ఎంత డబ్బులు పెట్టి కొనేందుకైనా సిద్ధమవుతున్నట్టు పోలీసులు వివరించారు. ఈ అవకాశాన్ని ఆధాయంగా మార్చుకునేందుకు సరఫరాకు కొత్త కొత్త మార్గాలు ఎంచుకున్నాయని తెలుస్తోంది.

వివిధ రూపాల్లో కొనుగోలుదారుల చేతికి డ్రగ్స్ : సిగ్నల్, సెషన్ యాప్‌ల్లో జరిగే లావాదేవీలు గోప్యంగా ఉంటాయి. ఈ యాప్?లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఎటువంటి షరతులు లేవు. ఎవరి పేరుతోనైనా వాడుకునే వెసులుబాటు ఉండటంతో మత్తు దందాకు వీటిని వేదికగా మలచుకున్నారు. డ్రగ్స్? కొనుగోలు చేసేవారితో స్మగ్లర్లు యాప్‌ల్లో గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్కరికి ఐడీ, పాస్‌వర్డ్ ఇస్తున్నారు.ఇక్కడ ఛాటింగ్‌తో కావాల్సిన సరకు ఆర్డర్ ఇవ్వవచ్చు. క్రిప్టో కరెన్సీ చెల్లించిన వారికే ఓజీ, గంజాయి, హెరాయిన్, కొకైన్, ఎల్‌ఎస్‌డీ బ్లాట్స్ ఏది కావాలన్నా నిర్దేశించిన టైంలో చేరవేసేలా నెట్‌వర్క్‌ను సిద్ధం చేసుకున్నారు. ఫుడ్ డెలివరీ బాయ్స్, కొరియర్ పార్సిల్, ఆయుర్వేద, సౌందర్య ఉత్పత్తులు, అత్యవసర మందులు, డిక్షనరీ రూపంలో డ్రగ్స్? కొనుగోలుదారుల చేతికి చేరుతున్నాయి. సరుకు కొన్నవారిని పట్టుకున్నా యాప్‌ల్లో ఎవరి ద్వారా మాల్ వచ్చిందని గుర్తించేందుకు ఆధారాలు ఉండవు. పోలీసులు వివరాలు కోరినా సిగ్నల్, సెషన్ యాప్‌ల నిర్వాహకుల నుంచి స్పందన ఉండదు.

# హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు.. భారీగా ఆస్తినష్టం..



**హైదరాబాద్** నగరంలోని అత్తాపూర్‌తో పాటు టోలీచౌకిలో అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లి సర్వారెడ్డి కాలనీలో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. డెకరేషన్ సామగ్రి గోదాములో మంటలు చెలరేగాయి. గోదాములో ప్లాస్టిక్ డెకరేషన్ వస్తువులు, ఫ్లెక్సీలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. మంటలు పెద్దఎత్తున ఎగిసిపడుతూ.. గోదాం పక్కన ఉన్న ఇళ్లకు వ్యాపించాయి. దీంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.నల్లటి పొగ కారణంగా స్థానికులు అల్లాడిపోయారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అతికష్టం మీద మంటలను ఆర్పేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరో ఘటనలో.. టోలీచౌకి పారామౌంట్ కాలనీ చెత్తకుప్పలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంటల కారణంగా సమీపంలోని కారు పూర్తిగా దగ్ధం అయింది.

